రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్. మల్లకంభ పోటీలకు గుడిలోవ విద్యార్థులు

విశాలాంధ్ర - అనందపురం : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ విశాఖపట్నం ఆధ్వర్యంలో ఆనందపురం మండలం విజ్ఞాన విహార గుడిలోవ వేదికగా 14,17 సంవత్సరాల బాలురు బాలికలు జట్లు ఎంపిక అయ్యాయి కాగా ఈ కార్యక్రమంలో బి.చిన్మయ దేవుళ్ళు ఎస్.జి.ఎఫ్ విశాఖపట్నం జాయింట్ సెక్రెటరీ, విజ్ఞాన విహార కమిటీ నెంబరు బాలి.రవి, సైక్సెనిక్ ప్రముఖు డి.వి.ఎల్.సావిత్రి గుడిలోవ సమితి ప్రధాన ఆచార్యులు పాల్గొన్నారు. జట్లను ఎంపిక చేసి క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు.

విశాలాంధ్ర
విశాఖపట్నం
పేజి నెం. 5
శనివారం 20 సెప్టెంబర్, 2025

నైట్ ఫుడ్ కోర్ట్ తరలింపులో ఉద్రిక్తత

- కౌన్సిల్ లో తొలగింపుకు తీర్మానం
- వీధి వ్యాపారులకు అండగా ఉన్నామంటూ కూటమి నేతలు కొత్త నాటకం
- టౌన్ ప్లానింగ్ అధికారులను చెడ్డవారిగా చిత్రీకరించే ప్రయత్నం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : జీవీఎంసీ పరిధిలో రోడ్లపై ఉన్న ఆక్రమణల తొలగింపు కొనసాగుతూనే ఉంది. గత రెండు రోజులుగా అన్ని జోన్లలో టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది ఫుట్ పాత్ లు ఆక్రమణలు తొలగించకపోవడంతో నడకదారులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఓ అడుగు ముందుకేసి కార్పొరేటర్ లు అంతా యాత్ర లో ఉన్న సమయంలో తొలగిం పులకు నడుం బిగించారు. పోలీసుల సహకారంతో టౌన్ ప్లానింగ్ యంత్రాంగం పెద్ద ఎత్తున అన్ని జోన్లలో రోడ్లపై ఉన్న ఆక్రమణల తొలగింపు పూనుకుంది. అయితే రోడ్లపై నిజంగా వీధి వ్యాపారం చేసుకునే వారికి హాకర్ జోన్లు కేటాయిస్తూ తొలగింపులు చేపట్టాలని అనేకమంది కోరుతున్నారు. అయితే వీటన్నింటికీ విరుద్ధంగా సెంట్రల్ జైలు రోడ్లో ఉన్న నైట్ ఫుడ్ బజార్ పై గత ఐదేళ్లుగా కౌన్సిల్ తొలగించాలని తీర్మానం చేస్తూనే వచ్చింది. అప్పట్లో కొంతమంది అధికారులు, రాజకీయ నాయకులు అండదండలతో 64 షాపులకు అనుమతిస్తే వందల్లో షాపులు నెలకొల్పడంతో నగరంలో నడిబొడ్డున రాత్రి ఫుడ్ బజార్ పేరిట లక్షల్లో షాపుల పేరిట వసూలు చేసే దళారులు, కొంతమంది రాజకీయ నేతల బాగోతాన్ని కట్టిడి చేసేందుకే నైట్ ఫుడ్ బజార్ షాపులు తొలగింపు చర్యలకు కమిషనర్ పచ్చ జెండా ఊపడంతో టౌన్ ప్లానింగ్ అధికారులు సిటీ ప్లానర్ ధనుంజయ రెడ్డి, డిప్యూటీ సిటీ ప్లానర్ హరిదాస్ , ఏసీపీ ఝాన్సీ లక్ష్మి తో పాటు టౌన్ ప్లానింగ్ సిబ్బంది వెంకటేష్, విశ్వనాథం, పవన్ తోపాటు ప్లానింగ్ సెక్రటరీలు పెద్ద ఎత్తున రోజంతా నైట్ ఫుడ్ బజార్ షాపులు తొలగింపుకు ప్రయత్నాలు చేసినప్పటికీ వ్యాపారులు అడుగడుగునా అడ్డుకునే ప్రయత్నం చేశారు. స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వ్యాపారులను మద్దతు పొందేందుకు శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటన కూడా చేశారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే తొలగింపు ప్రాంతం వద్దకు వచ్చి వారికి అండగా నిలబడాలని ,ఉత్తుత్తి ప్రకటనల వల్ల వ్యాపారులకు ఏం మేలు జరుగుతుందని వారంతా ఆవేదన వ్యక్తం చేశారు. మరోవక్క అధికారుల మనోధైర్యాన్ని దెబ్బతీయరాదని మరి కొంతమంది ఆరోపిస్తున్నారు. షాపులు తొలగించడం దుర్మార్గం అని, జనసేన డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు సాయంత్రం ఆ ప్రాంతానికి వచ్చి అండగా ఉంటానని చెప్పి వెళ్ళిపోయారు. కౌన్సిల్లో తీర్మానం చేసిన నేతలే మళ్లీ తొలగింపుల దగ్గరకు వచ్చి అధికారులను వ్యాపారుల వద్ద చెడ్డవారుగా చిత్రీకరించడం పై అనేకమంది ముక్కున వేలేసుకున్నారు. రాజకీయ నేతలు రెండు నాలుకల ధరణితో వ్యాపరిస్తున్నారని అనేకమంది వీధి వ్యాపారులు మండిపడుతున్నారు. అనేక మంది ఎమ్మెల్యేలు కూడా ఆక్రమణలు తొలగించాలంటూ జీవీఎంసీ కమిషనర్ కు చెప్పడంతోనే ఆపరేషన్ లంగ్స్ పేరిట నగరమంతటా తొలగింపు చర్యలు చేపట్టారు. రాజకీయ నేతలను నమ్ముకుంటే ఇలా నట్టేట మునగాల్సిందేనని వ్యాపారులంతా వాపోయారు. వ్యాపారంతా టిడిపి, జనసేన వారేనని కొత్త ప్రకటనతో తొలగింపు చర్యలను ఆపుకునే ప్రయత్నం చేశారు. ఎన్నో రోజులుగా నైట్ ఫుడ్ బజార్ తొలగింపు పై వ్యాపారులకు తెలియజేసిన కదలడం లేదని , అందుకే నగర ప్రజలు ట్రాఫిక్ అవసరాలు రీత్యా ఈ ఫుడ్ బజార్ ను తొలగిస్తున్నామని జీవీఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకే ఈ చర్యలు చేపడుతున్నామని టౌన్ ప్లానింగ్ అధికారులు తెలియజేశారు. శుక్రవారం ఉదయం నుండి రాత్రి వరకు ఆ ప్రాంతం ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. అధికారులు సిబ్బంది తిండి సైతం లేకుండా మండుటెండలోనే తొలగింపుకు పూనుకున్నారు. పోలీస్ బందోబస్తు భారీగా ఏర్పాటు చేస్తున్నప్పటికీ వారు ప్రేక్షకపాత్ర పోషించడంతో తొలగింపు చర్యలు పూర్తిస్థాయిలో చేయలేకపోయామని టౌన్ ప్లానింగ్ సిబ్బంది తెలియజేశారు. మేయర్ పీలా శ్రీనివాస్ నైట్ ఫుడ్ బజార్ ను తొలగించాలని కమిషనర్ ను ఆదేశించిన నేపథ్యంలోనే ఈ తొలగింపు చర్యలు జరిగాయని కూడా ప్రచారం సాగుతోంది.

మధురవాడలో హాకర్సు జోన్లు ఏర్పాటు చెయ్యాలి

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు మరుపిళ్ల పైడిరాజు

విశాలాంధ్ర - మధురవాడ : ఆక్రమణల పేరుతో మధురవాడ ప్రాంతంలో రహదార్లకు ఇరువైపులా స్ట్రీట్ వెండర్లను, చిల్లర వర్తకులను తొలగించటం సరికాదని ముందుగా జీవీఎంసీ అధికారులు వీరందరికీ హాకర్స్ జోన్లు ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని లేకపోతే వారి కుటుంబాలు వీధిన పడతా యని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు, విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యుడు మరుపిళ్ల పైడిరాజు శుక్రవారం వో ప్రకటన కోరారు. ట్రాఫిక్ నియంత్రణ లో సామాన్యుడుకి ఒక న్యాయం బడా వ్యాపార వర్గాలకు, షాపింగ్ మాల్సుకు మరో న్యాయమా? అని ఆయన ప్రశ్నించారు.మధురవాడ జంక్షన్ లోగల డిమార్ట్ మాల్ వలన నిత్యం వాహనదారులు ట్రాఫిక్ సమస్యలతో చాలా ఇబ్బందులు పడుతున్నారని ఇటువంటి వారిని ఏమీ చేయలేని అధికారులు తమ బ్రతుకు తెరువు కోసం చిరు వ్యాపారాలు చేసుకొని జీవిస్తున్న స్ట్రీట్ వెండర్లను, చిల్లర వర్తకులను ఇబ్బంది పెట్టడం సరికాదని వెంటనే ఇటువంటి వారందరిని ఆదుకోనేందుకు వెంటనే హాకర్సు జోన్లు ఏర్పాటు చెయ్యాలని సిపిఐ తరుపున ఆయన అధికారులను కోరారు.

సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటును తక్షణమే నిలిపివేయాలి : సీపీఐ

విశాలాంధ్ర - పెదగంట్యాడ : గంగవరం పోర్టు యాజమాన్యం పెదగంట్యాడ శివారులో సిమెంట్ ఫ్యాక్టరీ (సిమెంట్ గ్రైండింగ్ యూనిట్) ఏర్పాటు ప్రక్రియను తక్షణమే నిలిపి వేయాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) డిమాండ్ చేసింది. శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రతిపాదిత ప్రాంతంలో సీపీఐ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ గంగవరం పోర్టు, విశాఖ స్టీల్ ప్లాంట్ వల్ల ఇప్పటికే పెదగంట్యాడ, గంగవరం, గాజువాక ప్రాంతాలు కాలుష్య బారిన పడ్డాయని, కాలుష్య కారకమైన అదానీ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటైతే ఈ ప్రాంతాలు పూర్తిగా కాలుష్యంతో నిండిపోతాయి అని అన్నారు. 20 ఎకరాల విస్తీర్ణం తో ఈ ఫ్యాక్టరీ ఏర్పాట వుతుందని, జీవీఎంసీ 7 వార్డుల ప్రజలు తీవ్రంగా అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని అన్నారు. తక్షణమే అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు నిర్ణయాన్ని విరమించుకోవాలని, లేని పక్షంలో ఆందోళనకు పూనుకోవలసి వస్తుందని హెచ్చరించారు. ఇంకా ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కె.వనజాక్షి, నాయకులు జి.ఆనంద్, పల్లేటి పోలయ్య, కె.అచ్యుతరావు, వి.దుర్గారావు, కె.పోతయ్య, గణేష్, పిల్లా పద్మ పాల్గొన్నారు.

హెచ్‌పీసీఎల్‌లో హైడ్రోజన్ గ్యాస్ లీక్

విశాలాంధ్ర - మల్కాపురం : పరిశ్రమలలో ఒకటైన హెచ్‌పీసీఎల్ మాగారంలో విస్తున్న పనులు జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం హైడ్రోజన్ గ్యాస్ లీక్ అయిన ఘటన చోటు చేసుకుంది ఈ ప్రమాదంలో ఎవరికీ ఏ ప్రమాదం జరగలేదని అధికారులు తెలిపారు శుక్రవారం తెల్లవారి కార్మికులు విధులకు హాజరయ్యే సమయంలో రఫ్ గెట్ సమీపంలో ఉన్న టెర్మినల్ వద్ద గ్యాస్ లీకై పేలుడు సంభవించిందని పేలుడు శబ్దానికి కార్మికులు ఒక్కసారిగా భయాందోళనకు గురై పరుగులు తీశారని ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేనప్పటికీ యాజమాన్యం మరియు కాంట్రాక్టర్లు భద్రతా మరియు నాణ్యత పరమైన చర్యలు తీసుకోవడంలో అలసత్వం చూపిస్తున్నారని కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి పరిశ్రమలో కార్మికుల భద్రతకు. భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

సాయి సంహిత ఫౌండేషన్ ద్వారా స్టీల్ గ్లాసులు వితరణ

విశాలాంధ్ర - తగరపువలస : సాయి సంహిత ఫౌండేషన్ ద్వారా ట్రస్ట్ అధ్యక్షుడు రెడ్డిపల్లి అప్పలరాజు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఆర్.తాళ్లవలస విద్యార్థులకు 60 స్టీలు గ్లాసులు అందించారు. తమ భార్యాభర్తల జీతం నుండి కొంత డబ్బులు ఇటువంటి సేవా కార్యక్రమాలకు కేటాయిస్తుంటామని తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయుడు ఎస్. రమణారావు మాట్లాడుతూ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు తమ పాఠశాల విద్యార్థులకు అందించిన ఈ గ్లాసులను డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకంలో భాగంగా రాగి జావ తాగడానికి ఉపయోగించుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భీమిలిలో మహిళా ప్రత్యేక సెజ్ : అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన గంటా

విశాలాంధ్ర - భీమిలి : గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పించేలా భీమిలి నియోజకవర్గంలో మహిళ స్పెషల్ ఎకనామిక్ జోన్ (సెజ్) ఏర్పాటు చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం అసెంబ్లీలో మాట్లాడుతూ 2014 - 19లో టీడీపీ అధికారంలో ఉండగా ఆనందపురం మండలం గిడిజాల గ్రామంలో మహిళ సెజ్ కోసం 50 ఎకరాలను గుర్తించడం జరిగిందని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ భూమిలో జగనన్న కాలనీ నిర్మించిందని వివరించారు. మహిళ పారిశ్రామికవేత్తల అసోసియేషన్ (ఎ.ఎల్.ఇ.ఎ.పి.) తెలంగాణ రాష్ట్రంలోని గాజుల రామారం విజయవాడ సమీపంలోని సూరంపల్లి ప్రాంతాల్లో ఈ అసోసియేషన్ ఇప్పటికే ప్రత్యేక మహిళ పారిశ్రామికవాడలను నిర్వహిస్తోందని తెలిపారు. భీమిలి గ్రామీణ ప్రాంతంలో మహిళలు ఉదయాన్నే 6 గంటలకు నిద్ర లేచి కనీస వేతనాల కంటే తక్కువగా రూ.10 వేల నుంచి రూ. 12 వేల జీతం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్తున్నారన్నారు. విశాఖ నుంచి అత్యధికంగా మహిళ పారిశ్రామిక వేత్తలు ఉన్నారని మహిళ భద్రతలో దేశంలోనే విశాఖ ప్రథమ స్థానంలో ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారని గుర్తు చేశారు. టెక్స్ టైల్, ఫ్యాషన్, జ్యువెలరీ, ఆరోగ్య రంగాల్లో మహిళలు విశేష ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖలో ఐటీ, టూరిజం ప్రాజెక్టులు వస్తున్నప్పటికీ.. గ్రామీణ మహిళల ఉపాధి కోసం ప్రత్యేక మహిళ సెజ్ మంజూరు చేయాలన్నారు. ప్రస్తుతం సెజ్ లు మంజూరు చేయడం లేదని మంత్రి చెప్పారని మహిళ పారిశ్రామిక వాడ పేరుతోనో, వేరే పేరుతోనో ప్రాజెక్టు ఇవ్వాలని సూచించారు.

ఆనందపురం ఎస్ఆర్ఓ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖర్ల నిరసన



విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం సబ్ రిజిస్ట్రేషన్ పరిధిలో దస్తావేజు లేఖర్లు నిరసన కార్యక్రమం మొదటి రోజు విజయవంతంగా నిర్వహించినట్లు లేఖర్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ శాఖలో ఇటీవల ప్రవేశపెట్టిన ఆధార్ ఓటిపి, స్థానిక సంస్థల డేటాబేస్ ఆధారంగా ఆస్తుల రిజిస్ట్రేషన్లు, అలాగే కార్డు ప్రైమ్ సాఫ్ట్‌వేర్ లోని సాంకేతిక లోపాల వలన దస్తావేజుల తయారీ జటిలమైపోయింది. ఈ కారణంగా ప్రజలు, దస్తావేజు లేఖరులు విలువైన సమయాన్ని వృథా చేసుకోవాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యల పరిష్కారానికై దస్తావేజు లేఖరులు రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులపాటు పెన్డౌన్ కార్యక్రమం చేపట్టారు. 19న మొదలైన ఈ ఆందోళన విజయవంతంగా సాగింది. 20 కూడా ఇదే విధంగా కొనసాగనున్నట్లు వారు తెలిపారు.ప్రభుత్వం కొత్త విధానాలను పునఃసమీక్షించి, సాంకేతిక లోపాలను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే తమ ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని దస్తావేజు లేఖరులు హెచ్చరించారు.

గ్రీన్ ఏపీ నినాదంతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



విశాలాంధ్ర - విశాఖ : గ్రీన్ ఏపీ నినాదంతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, పచ్చదనాన్ని పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపు నిచ్చారు. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాలను ఉధృ తంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ మూడో శనివారం జిల్లాలో చేపట్టా ల్సిన కార్యక్రమాల షెడ్యూల్ పై కలెక్టరేట్ మీటింగు హాలులో శుక్రవారం జరిగిన సమా వేశంలో ఆయన మాట్లాడారు. పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి కార్యాల యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు ఉత్సాహంగా చేపట్టాలని, అందరూ భాగస్వామ్యం కావాలని సూచించారు. ఆయా కార్యాలయాల పరిధిలోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటాలని, పచ్చదనాన్ని పెంపొం దించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అటవీ శాఖ అధికారులు మొక్కలు అందజేయాలని ఆదేశించారు.

పిల్లలకు పోషక ఆహారం అందించాలి

విశాలాంధ్ర - పెందుర్తి : రాష్ట్రీయ పోషణ మా కార్యక్రమం జీవిఎంసీ 96వ వార్డు పరిధి లోని పులగాలిపాలెం, బ్యాంకు కాలనీ, నరవవానిపాలెం అంగన్వాడీ కేంద్రాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సూపర్వైజర్ వి.వి. గీతా లక్ష్మి మాట్లాడుతూ నూనె, పంచదార, ఉప్పు వినియోగం తగ్గించాలని, పిల్లలకు జంక్ ఫుడ్స్ పెట్టకుండా పోషక విలువలు గల ఆహార పదార్థాలు అందించాలని సూచించారు. వీటి వలన పిల్లలలో ఒబెసిటీ తగ్గుతుందని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో పురుషులను భాగస్వాములను చేసి పలు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు. రాగిపిండి వంట కాలు తయారు చేసి, దాని ద్వారా కలుగు ఆరోగ్య లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తల్లితండ్రులు పాల్గొన్నారు.

వెహికల్ రిటర్న్ మేళా



విశాలాంధ్ర - విశాఖ క్రైమ్ : విశాఖపట్నం పోలీస్ కమిషనరేట్ లో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను వెహికల్ రిటర్న్ మేళా ద్వారా వినూత్న రీతిలో సీపీ వాహనదారులకు తిరిగి అందజేశారు. పోలీస్ గ్రౌండ్లో సీపీ శంఖబ్రత బాగ్చి 346 వాహనాలను వాహనదారులకు అందజేశారు. ఇదివరకు ఎన్నడూ లేని విధంగా ఈ మేళా భారత గృహ మంత్రిత్వ శాఖ (మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్) వారు ఇచ్చిన ప్రొసీజర్ అనుసరించి ఈ కార్యక్రమం రూపొందించడమైనది. ఇందు కొరకు వాహన యజమానుల అడ్రస్ లను ఆర్టీవో ఆఫీస్ ద్వారా, థర్డ్ ఐ అప్లికేషను ద్వారా మరియు పోలీస్ స్టేషన్ రికార్డుల ద్వారా స్పెషల్ టీంలతో అతి ప్రయాసతో సేకరించడం జరిగిందని సీపీ తెలిపారు. ఇప్పటివరకు మూడు వెహికల్ రిటర్న్ మేళాలను నిర్వహించి 818 మందికి వారి వాహనాలు అందించినట్లు వెల్లడించారు.

దాక మర్రి సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తు పనులు

విశాలాంధ్ర - మధురవాడ : దాక మర్రి 33/11 కెవి సబ్‌స్టేషన్‌లో యార్డ్ మెయింటెనెన్స్ పనులు చేపట్టనుండగా, సెప్టెంబర్ 20వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడ నుందనీ విద్యుత్ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ కారణంగా దాక మర్రి, బోడ మెట్టపాలెం, రాము నాయుడు పేట, ముద్దదడా పేట, అల్లిపేట, రెల్లిపేట, దాక మర్రి ఇండస్ట్రియల్ ఏరియా, దాక మర్రి జంక్షన్ ఏరియా, రఘు కాలేజీ, ఎన్ఎస్ఆర్ఐటి కాలేజీ, షైవుడ్ కంపెనీలు, జొన్నదా తోలుగేట్, కలవారి కల్లలు తదితర ప్రాంతాల్లో గృహ వినియోగ దారులు మరియు పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలగనుంది. ఈ విషయాన్ని ఆపరేషన్, జోన్-3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. సింహాచలం నాయుడు వెల్లడించారు.

షాపులు తొలగించిన వారికి తగిన ప్రత్యామ్నాయ మార్గం చూపాలి : సీపీఐ

విశాలాంధ్ర - తగరపువలస : శుక్రవారం తగరపువలస సిపిఐ కార్యాలయంలో సమావేశం జరిగింది. జీవీఎంసీ తగరపువలస ఏరియా మెయిన్ రోడ్ లోని షాపులు ముందు ఎండకు వేసుకునే షెల్టర్లు తొలగించి ముందస్తు సమాచారం లేకుండా రోడ్డు మార్జిన్ దుకాణదారులను జీవీఎంసీ వారు తొలగించారు. వారి జీవన విధానం మీద బ్రతుకుతెరువుకు ఇబ్బంది కలిగించే విధానంగా చేశారు.వారికి ప్రత్యామ్నాయ మార్గం చూపించవలసిందిగా భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వారు కోరారు. సదరు దుకాణదారులను అందరినీ పిలిపించి వారి నుండి తగిన సూచనలను తీసుకొని వారికి తగిన పరిష్కారం చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో ఏరియా కార్యదర్శి కానూరు రాంబాబు సహాయ కార్యదర్శి మోర అప్పలరాజు వీర్రాజు ఆదినారాయణ అప్పారావు ముత్యాలరావు మొదలగు కార్యకర్తలు పాల్గొన్నారు. మెయిన్ రోడ్డు షాపు ఓనర్లు అలాగే రోడ్డు మార్గం చిల్లర వర్తకులకు నష్టం కలిగించేటప్పుడు పోరాటాలు చేయవలసిన అవసరం తప్పనిసరిగా ఉంటాదని సిపిఐ గా మేము భావిస్తూ కలిసి వచ్చిన షాపు ఓనర్లు గాని చిల్లర వార్తకు దారులు గాని తో గాని పోరాటం చేయవలసిన అవసరం ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా తెలియజేస్తున్నాం అని తెలిపారు.

జనసేన నాయకుడు బొలిశెట్టి సత్య ఓట్ చోర్‌ని సమర్థిస్తున్నారా ..! : ప్రియాంక దండి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్య, రాహుల్ గాంధీ చేసిన ఓటు చోర్ ఆరోపణల పై ప్రశ్నలు సాధించారని, కాని ఆ ప్రశ్నల్లో స్పష్టత లోపించిందని కాంగ్రెస్ పార్టీ విశాఖ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి అన్నారు. లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధారాలతో సహా ఓట్ చోర్ ఎలా జరిగిందో స్పష్టంగా చూపించారు, కేంద్ర ఎన్నికల సంఘం ఎవరికి సమాధానం చెప్పాల్సిన పని లేదని అంటున్న బోలి శెట్టి సత్య గతంలో మాజీ ఎన్నికల కమీషనర్ శేషన్ చెప్పిన మాటలు గుర్తు చేసుకోవాలని, ఆయన స్పష్టంగా చెప్పారని ఎన్నికల కమిషన్ ప్రజలకు, ప్రభుత్వానికి, పార్లమెంట్ కి జవాబుదారిగా ఉంటుందని చెప్పారు. లోకసభలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న రాహుల్ గాంధీ అడిగితే సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ కి ఉందన్నారు .ఓటర్ లిస్ట్ లో లేదా ఎన్నికల్లో తప్పులు జరిగితే సవరించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానికి ఉంటుంది, విచారణ చేయాల్సి వస్తే ఎన్నికల సంఘం దేశంలో ఉన్న విచారణ సంస్థలకు ఇస్తారు లేదా న్యాయ స్థానానికి తెలియజేస్తారు. ఓటర్ కార్డు చేర్పులు, తీసివేతలు దేశం బయట నుండి కాంగ్రెస్ చేయించి ఉంటే మా పార్టీకి పడే ఓట్లు తీయించుకుంటామా? జనసేన మేధావి బొలిశెట్టి సత్యను ప్రియాంక ప్రశ్నించారు. బయట దేశం నుండి కాంగ్రెస్ ఎన్నికల సంఘం వెబ్ సైట్ లోకి దూరి ఇవన్నీ చేయిస్తుంటే కేంద్ర ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వం నిద్రపోతున్నాయా?పక్కదబంది ఫైర్ వాల్స్‌తో సాఫ్ట్ వేర్‌ని కేంద్ర ప్రభుత్వ సంస్థలు కాపాడతాయాన్నారు. ఆర్‌బిఐ, బ్యాంకులు, రక్షణ శాఖ వంటి వాటికి కూడ ఫైర్ వాల్ బలంగా ఉంటాయని, అంత అసమాషిగా ప్రభుత్వ రంగ సంస్థల వెబ్ సైట్ లోకి బయట వాళ్లు దూరి అక్రమాలు చేయలేదన్నారు. ఏ ఎండకి ఆ గొడుగు పట్టే మీరు రాహుల్ గాంధీ మీద విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని, వెంటనే కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి, స్వర్గీయ డా. వైఎస్ఆర్‌కి బొలిశెట్టి సత్య బహిరంగ క్షమాపణ చెప్పాలని ప్రియాంక డిమాండ్ చేసారు.

ప్రధాన రహదారులలో ఆక్రమణలు తొలగించండి

జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాలాంధ్ర - పీఎం పాలెం : నగరంలోని ప్రధాన రహదారులలోని ఆక్రమణలను తొలగించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 2వ జోన్ 7వ వార్డు పరిధిలోని ఎండాడ రోడ్డు, మిథిలాపురి ఉడా కాలనీ ప్రధాన రహదారిని జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా ప్రధాన రహదారులలోని ఆక్రమణలు తొలగించాలని, అభివృద్ధి పరుస్తున్న ఎండాడ రోడ్డు, మిథిలాపురి ఉడా కాలనీ ప్రధాన రహదారిని పరిశీలించి, ఈ రహదారిలో ఉదయం 7 గంటల లోపు పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని ఆదేశించినప్పటికీ ఇంతవరకు పారిశుద్ధ్య పనులు నిర్వహించడం లేదని కమిషనర్ ఆరా తీశారు. ముందు రోజు రహదారిలో ఆక్రమణలు తొలగించినందున సామాగ్రి ఇంకా రోడ్లపై ఉందని అందుకు పారిశుధ్య పనులలో కొంత ఆలస్యం జరిగిందని ప్రస్తుతం పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందని కమిషనర్ కు శానిటరీ ఇన్స్పెక్టర్ సంతోష్ తెలిపారు. ఈ ప్రాంతంలో ఎంతమంది పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని శానిటరీ ఇన్స్పెక్టర్ ను, వార్డు సచివాలయం శానిటరీ కార్యదర్శిని అడిగి తెలుసుకొని పారిశుద్ధ్య పనులు నిర్వహణలో అశ్రద్ధ ,అలసత్వం వహించరాదని నిత్యం రోడ్లను, వీధులను పరిశుభ్రపరిచే చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం పలు ప్రాంతాల్లో ఫుట్ పాత్ లపై ఆక్రమణలు తొలగించినప్పటికీ అదే స్థానంలో మరలా తిరిగి వ్యాపారాలు నిర్వహిస్తుండడం పై కమీషనర్ దుకాణాదారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ దుకాణాలను వెంటనే తొలగించే కార్యక్రమం చేపట్టారు. తొలగించిన స్థానం లో దుకాణాలు పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీలక్ష్మిని ఆదేశించారు. ప్రజల సౌకర్యార్థం నగరంలో పాదచారులకు ఫుట్పాత్తులు, వాహనదారులకు విశాలమైన రోడ్లను జీవీఎంసీ అభివృద్ధి చేస్తుందని, ఫుట్ పాతులపై, రోడ్లపై వ్యాపారస్తులు ఆక్రమణలకు పాల్పడుతూ నగర ట్రాఫిక్ నకు ,ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నారని సంబంధిత ఆక్రమణలను వెంటనే తొలగించే చర్యలు చేపట్టాలని, నగర జనాభా పెరుగుదలకు అనుకూలంగా రహదారుల రద్దీ నియంత్రణకు రహదారులను విస్తరణ చేపట్టడం జరుగు తుందని, చాలాచోట్ల ప్రధాన రహదారులను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్నారని వాటిని తొలగించాలని కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశించారు. అనంతరం 3వ జోన్ చిన్న వాల్తేర్ లోని అన్నా క్యాంటీన్‌ను సందర్శించి పేద, మధ్య తరగతి ప్రజల కోసం రూ.5/- లకే కడుపునిండా మంచి ఆహారాన్ని అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లు నెలకొల్పారని, అన్న క్యాంటీన్లో ఆహార నాణ్యతను, పరిసరాల పరిశుభ్రత పాటించాలని నిర్వాహకులకు ఆదేశించారు. అల్పాహారం తింటున్న వారిని నాణ్యత ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. రోజు ఎంతమంది ప్రజలు ఆహారాన్ని తీసుకుంటున్నారని నిర్వాహకులను ఆరా తీసి నిత్యం ఆహారం తినే ప్రదేశం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులను కమిషనర్ ఆదేశించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర - మధురవాడ : తేదీ 20.09.2025 శనివారం ఉదయం 09:00 నుండి మధ్యాహ్నం 03:00 గంటల వరకు కొమ్మాది సబ్ స్టేషన్ పరిధి 11కేవి కొమ్మాది ఫీడర్ పై మరమ్మతులు, విద్యుత్ తీగలను తాకుతున్న చెట్ల కొమ్మలను తొలగించు కార్యక్రమం నిమిత్తము విశాఖ జోన్3. మధురవాడ విద్యుత్ పంపిణీ కార్యాలయం ఆదేశాలతో ఈ దిగువ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలుపు చేయటం జరుగుతుందని వో ప్రకటనలో తెలిపారు. 1) కొమ్మాది విలేజ్,2) దేవిమెట్ట విలేజ్,3) సేవానగర్,4) హౌసింగ్ బోర్డు కాలనీ,5) ఓజోన్ వేలీ బ్లాక్సు,6) డీవోజీ. కంపెనీ లేఅవుట్,7) ఓజోన్ వేలీ రోడ్,8) మారిక వలస మెట్రో, చైతన్యక్యాంపస్, పోలాక్ స్కూల్,గురుకుల కళాశాల తదితర ప్రాంతాలు. ఈ విషయాన్ని ఆయాప్రాంతాల వినియోగ దారులు గమనించి తమతో సహకరించాలని విద్యుత్ ఇ.ఇ.బీ. సింహాచలం నాయుడు తన ప్రకటనలో కోరారు.

నగరంలో ఆపరేషన్స్ లంగ్స్ 2.0 ఆక్రమణల తొలగింపులు

పీజీఆర్‌యస్ ఆధారిత ఆక్రమణలు శుక్రవారం 529 తొలగించగా, రెండు రోజులకు మొత్తంగా 1053 ఆక్రమణలు తొలగింపులు

విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం : మహా విశాఖ నగరపాలక సంస్థ పరిధిలో ఆపరేషన్ లంగ్స్ వాహనాల రవాణా, ప్రజా సౌకర్యార్థమై ఆక్రమణల తొలగింపు కొనసాగిస్తూ ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం జరిగినదని, ఇప్పటికే నగరంలో ఖాళీ స్థలాలు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా రక్షణ చర్యల దిశగా ఆపరేషన్ లంగ్స్ పనిచేస్తుందని , అలాగే రోడ్లపై ,ఫుట్పాతులపై ఉన్న ఆక్రమణలను అన్ని జోన్లలో గుర్తించి తొలగించి ట్రాఫిక్కు ఇబ్బంది కలగకుండా ,ప్రజల రాకపోకులకు, రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు ఆపరేషన్ లంగ్స్ విస్తృత కార్యాచరణ కొనసాగిస్తూ నగరంలో ఆపరేషన్స్ లంగ్స్ 2.0 పీజీఆర్‌యస్ ఆధారిత ఆక్రమణలు 529 శుక్రవారం తొలగింపులు జరుగగా, రెండు రోజులకు మొత్తంగా 1053 ఆక్రమణలు తొలగింపులు కార్యక్రమాలు చేపట్టడమైనదని, చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకర రావు పత్రికా ప్రకటన ద్వారా శుక్రవారం తెలిపారు . జీవీఎంసీ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీ జీ ఆర్ యస్ కార్యక్రమంలో ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులులో ఎక్కువగా రోడ్లు, ఫుట్ పాత్ ఆక్రమణలు మరియు రోడ్ల అంచులలో వాహనాలను పార్కింగ్ చేయడం వల్ల రోడ్లు ఇరుకుగా మారడం, తరచుగా, ప్రజల రాకపోకలకు, వాహనాల రవాణాకు ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతుందని, ప్రజల ఫిర్యాదులను పరిష్కరించడానికి తక్షణ చర్యలు చేపట్టే ఆవశ్యకత దృష్ట్యా జి.వి.యం.సి లో గల 8 జోన్ల ప్రధాన రహదారులలోని ఉన్న ఆక్రమణలు గుర్తించి వాటిని వెంటనే పోలీసు వారి సహకారముతో తొలగించడం జరిగిందని సిసిపి తెలిపారు. జోన్ 1 లో వార్డు 1,2 ,3 లలో తగరపువలస మెయిన్ రోడ్డు 40 ఆక్రమణలు ,తగరపువలస మెయిన్ రోడ్డు నుండి భీమిలి రోడ్డులో 35 ఆక్రమణలు తొలగించారు. జోన్ 2లో 7, 8వ వార్డులలో- నేషనల్ హైవే 16 మిథిలాపురి ఉడా రోడ్ నుండి గాంధీ విగ్రహం వరకు 35 ఆక్రమణలు తొలగింపు, 11 ,12, 13 వ వార్డులలో శ్రీకాంత్ నగర్ జంక్షన్ నుండి అంబేద్కర్ జంక్షన్, తోటగరువు జంక్షన్ మీదుగా అంబేద్కర్ జంక్షన్, తోటగరువు జంక్షన్ మీదుగా పెదగదిలి జంక్షన్ వరకు 51 ఆక్రమణలు తొలగించారు. జోన్ - 3 లో వార్డు 27 లోనేషనల్ హైవే 16 అక్కయ్యపాలెం నుండి దొండపర్తి వరకు 49 అలాగే దొండపర్తి నుండి డైమండ్ పార్క్ వరకు 22 ఆక్రమణలు తొలగించారు. జోన్ - 4లో వార్డు 32లో అంబేద్కర్ సర్కిల్ నుండి జైల్ రోడ్డు ఇందిరమ్మ విగ్రహం వరకు 11 ఆక్రమణలు తీసివేశారు. జోన్ - 5 లో వార్డు 48లో సిఐఎస్ఎఫ్ గేట్ నుండి ఎస్ జి జీవోస్ కాలనీ బస్ స్టాప్ వరకు 3 ఆక్రమణలు తొలగించారు. 49 వ వార్డులో ఎస్ జి జీవోస్ కాలనీ బస్ స్టాప్ నుండి అయ్యప్ప నగర్ బస్ స్టాప్ వరకు 45 ఆక్రమణలు, 50వ వార్డులో అయ్యప్ప నగర్ బస్ స్టాప్ నుండి మాధవధార జంక్షన్ వరకు 10 ఆక్రమణలు అలాగే 51 వ వార్డులో మాధవధార జంక్షన్ నుండి మారియట్ హోటల్ జంక్షన్ వరకు 8 ఆక్రమణలు తొలగించారు. జోన్ - 6 లో 65, 66, 67 వార్డులలో పాత గాజువాక ప్రధాన రహదారి నుండి కొత్త గాజువాక ప్రధాన రహదారి వరకు, రాజీవ్ నగర్ మార్గ్ రెండువైపుల 98 ఆక్రమణలు, 72 ,73, 74, 76 వార్డులలో 130 అడుగుల రోడ్డు, సమతా నగర్ జంక్షన్ నుండి వంటిల్లు జంక్షన్ వరకు 12 ఆక్రమణలు అలాగే 66, 72, 73, 74 వార్డులలో కనితి రోడ్డు, జగ్గు జంక్షన్ నుండి కొత్త గాజువాక జంక్షన్ వరకు 18 ఆక్రమణలు తొలగించారు. జోన్ - 7 లో 81 వార్డులో నెహ్రూ చౌక్ నుండి బైపాస్ జంక్షన్ వరకు 52 ఆక్రమణలు తొలగించారు. జోన్ 8 లో వార్డు 90,92 వార్డులలో జంక్షన్ నుండి కుమారి కళ్యాణ మండపం వరకు 25 ఆక్రమణలు, అలాగే గోపాలపట్నం సింహాచలం ద్వారం జంక్షన్ నుండి ఎన్ఏడి జంక్షన్ వరకు 15 ఆక్రమణలు శుక్రవారం తొలగించడమైనదని తెలిపారు. మొత్తంగా 529 ఆక్రమణలను తొలగించి ప్రజల రాకపోకలకు రవాణా సౌకర్యానికి వీలు కలిగించేలా ట్రాఫిక్ రద్దీని అరికట్టేందుకు ఆపరేషన్ లంగ్స్ విస్తృతమైన కార్యాచరణ అన్ని జోన్లలో కొనసాగిస్తూ చేపట్టిందని సిసిపి తెలిపారు. ఈ ఆక్రమణల తొలిగింపు కార్యక్రమంలో సంబందిత జోనల్ కమీషనర్లు, సహాయ ప్రణాళికాధికారులు, ప్రణాళికా విభాగము సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది పాల్గొనడం వలన ఈ ఆక్రమణల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం అయినదని ఆయన తెలిపారు.

మహిళలకు నైపుణ్య అభివృద్ధికి స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం

విశాలాంధ్ర - అనందపురం : మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థికంగా బలోపేతం చేయడానికి శ్రీ సత్యసాయి సేవా సంస్థలు రాష్ట్రంలోని మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్‌లో భాగంగా ఉచితంగా టైలరింగ్ ఫ్యాషన్ డిజైనింగ్ పై శిక్షణను అందిస్తున్నామని స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ మహిళా కోఆర్డినేటర్ బి.అమ్మాజీ అన్నారు. శుక్రవారం శ్రీ సత్య సాయి ఆదర్శ గ్రామమైన గొట్టిపల్లి ఇంటిగ్రేటెడ్ సేవా మందిరంలో శ్రీ సత్య సాయి సేవ ఆర్గనైజేషన్స్ జోన్ విశాఖపట్నం ఆధ్వర్యంలో 55 మంది మహిళలకు ఉచితంగా టైలరింగ్ అండ్ ఫ్యాషన్ డిజైనింగ్ పై 40 రోజుల శిక్షణా తరగతులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఈ శిక్షణా తరగతులను సద్వినియోపరుచుకొని స్వయం ఉపాధి పొందడమే కాకుండా మరి కొంత మందికి ఈ వృత్తిని నేర్పించాలని ఆమె తెలియజేశారు. జిల్లా సేవాదళ్ కోఆర్డినేటర్ ఆర్ఏ నాయుడు, మహిళా సేవాదళ్ కోఆర్డినేటర్ కే ఈశ్వరి మాట్లాడుతూ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి మహోత్సవాల్లో భాగంగా జిల్లాలో విస్తృతంగా ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా శ్రీ సత్యసాయి సేవా సంస్థలు విశాఖపట్నం జోన్ పరిధిలో గ్రామ సేవలలో భాగంగా చిట్టివలస, ఆనందపురం, భీమిలి, గొట్టిపల్లి, పద్మనాభం పరిధిలో 100 గ్రామాల్లో ప్రత్యేక రథంపై బాబా ఫోటో విభూది ప్రసాదం పంపిణీని ఈరోజు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ కోఆర్డినేటర్ ఆర్ఏ నాయుడు, మహిళా సేవాదళ్ కోఆర్డినేటర్ కే ఈశ్వరి, సిటీ సమితి కన్వీనర్ బిసాయికుమార్, జిల్లా స్కిల్ డెవలప్ కోఆర్డినేటర్లు టీవీవి సత్య నా రాయణ, జి అపర్ణ, జోన్ కోఆర్డినేటర్ మానాపురం సత్యసాయి కుమార్, ఆదర్శ గ్రామం కో ఆర్డినేటర్ దబ్బీరు విజయ్ కుమార్, కన్వీనర్ కోరాడ తమ్ము నాయుడు, కో కన్వీనర్ డిపి రాజు, జాయింట్ యూత్ కోఆర్డినేటర్ డి.శరత్ కుమార్, బాల వికాస్ కోఆర్డినేటర్ డి.సంతోష్ కిరణ్, సీనియర్ సేవాదళ్ వి.కృష్ణమూర్తి రాజు, ఇతర ప్రతినిధులు ఆచారి, కార్తీక్ పాల్గొన్నారు.

భారతీయ సముద్ర వారోత్సవం - 2025 సన్నాహక రోడ్ షో

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో షిప్పింగ్ మ్యారీ టైం నారిటీ ఎకనామిక్ డెవలప్మెంట్ అనే థీమ్‌తో రోడ్‌షో-కమ్-వర్క్‌షాప్‌ను శుక్రవారం బీచ్ రోడ్‌లోని హోటల్‌లో ఘనంగా నిర్వహించారు. ముంబై లో జరగనున్న భారతీయ సముద్ర వారోత్సవం 2025కు సన్నాహకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చైర్మన్ డా. ఎం. అంగముత్తు, అతిథులను ఆహ్వానిస్తూ అక్టోబర్ 27 నుండి 31, వరకు ముంబైలో జరగబోయే మహోత్సవానికి ప్రత్యేక ఆహ్వానాలు అందజేశారు. ప్రపంచంలోని 100కుపైగా దేశాల నుండి 1 లక్ష మందికి పైగా ప్రతినిధులు పాల్గొనబోతున్న ఈ మహాసమ్మేళనం ప్రపంచంలోనే అతి పెద్ద సముద్ర సమావేశాల్లో ఒకటిగా నిలుస్తుందని చైర్ పర్సన్ ఈ సందర్భంగా వెల్లడించారు. ఇటీవల పార్లమెంటులో ఆమోదించబడిన 5 చట్టాలు సముద్ర రంగాన్ని పూర్తిగా మార్చిపెట్టబోతున్నాయని మృత్యుంజయ ఝా, డైరెక్టర్ (పోర్ట్స్) తెలిపారు. సెల్స్ ప్రాముఖ్యతపై ఆయన విశ్లేషణాత్మక ప్రదర్శన ఇచ్చారు. సముద్రాలు దేశ సంపద. భవిష్యత్తులో దేశ ఆర్థికాభివృద్ధికి సముద్ర రంగం ప్రధాన ఆధారంగా నిలుస్తుందని అందువల్ల అన్ని స్టేక్‌హోల్డర్లు కలసికట్టుగా పని చేయాలి" అని ఎస్.శ్రీధర్, ప్రిన్సిపల్ కమిషనర్, కస్టమ్స్ సెంట్రల్ జీ.ఎస్.టి. తెలిపారు. ప్రధానమంత్రి "అమృత్‌కాల్ %-% 2047" విజన్‌తో అనుసంధానం చేస్తూ, సెల్స్ 15, 21 అమలు, వాటి ఆర్థిక విధానాలు, నిర్మాణాత్మక విధులు, నియమాలు, ఆర్థిక ప్రభావం, ప్రాజెక్టుల స్థిరత్వంపై అనిమేష్ భారతి, సీనియర్ ఎకనామిక్ అడ్వైజర్, వివరించారు. ఈ రోడ్‌షో విశాఖ పట్నాన్ని భారతీయ సముద్ర రంగంలో ఒక ప్రధాన కేంద్రంగా మలచడమే కాకుండా, భారతీయ సముద్ర వారోత్సవం విజయవంతం అయ్యేందుకు దేశవ్యాప్తంగా మద్దతు సమకూర్చే వేదికగా నిలిచింది. సెల్స్ ఆధ్వర్యంలో థీమాటిక్ సెషన్లు, ప్రదర్శనలు, ఎగ్జిబిషన్ అవకాశాలు, నెట్‌వర్కింగ్ ద్వారా భారతదేశ సముద్ర రంగ ప్రతిష్టను మరింత బలపరిచింది. ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా దుర్గేష్ కుమార్ దూబే డిప్యూటీ చైర్మన్ విశాఖ పోర్ట్ ట్రస్ట్ ధన్యవాదాలు తెలిపారు. టి. వేను గోపాల్, కార్యదర్శి, ఈ సమాచారాన్ని మీడియాకు విడుదల చేశారు.

23న అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖపట్నం : పండుగ సీజన్ దగ్గరపడుతున్న కొద్దీ అమెజాన్ ఫ్యాషన్ బ్యూటీ, ఈ సీజన్లో గ్లామర్ పెంచుకునేందుకు వారికి అవసరమయ్యే అన్ని వస్తువులను కస్టమర్లకు అందిస్తోంది. అసమానమైన అంతర్జాతీయ మరియు స్వదేశీ బ్రాండ్లతో కూడిన సెలక్షన్స్తో, ఫాస్ట్ డెలివరీతో, నమ్మకమైన సౌలభ్యంతో అమెజాన్ ఫ్యాషన్ అండ్ బ్యూటీ భారతదేశవ్యాప్తంగా ఉన్న షాపర్లు తమ లుక్స్ను మరింతగా ఇనుమడింపజేసుకునేందుకు, తద్వారా ప్రతి పండుగ మధురక్షణాలను తమ స్వంతం చేసుకునేందుకు సహకరిస్తోంది. అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2025కు ముందు, సెప్టెంబర్ 23 మొదలుకుని, అగ్రశ్రేణి బ్రాండ్లైన లావీ లుక్సె, టైటన్, మోకోబారా, కారెట్లేన్, జీవా, ఇంకా లోరియేల్ వంటి బ్రాండ్ల నుండి ఫ్రెష్ స్టైల్సును, అత్యుత్తమ యాక్సెసరీలను, ఇంకా పండుగ కాలపు ఫ్యావరెట్ సామాగ్రులను కస్టమర్లు, 50 నుంచి 80 శాతం తగ్గింపు ధరకు, దానితోపాటు 10 శాతం క్యాష్బ్యాక్ మరియు ప్రత్యేకమైన 8 పిఎమ్ మరియు ఎక్స్లూసివ్ డీల్స్తో పాటు ఎక్స్ప్లోర్ చేయగలుగుతారు. ఏ సమయానికైనా సరిపడే మోచీ మరియు ఫాస్తో వారి బ్లాక్ హీల్స్ మరియు మొజారిస్, చక్కని డ్రామా కోసం లావీ లూక్సె వారి స్టడెడ్ స్లింగ్లు, కారెట్లేన్ మరియు గివా నుండి మెరిసే బంగారు గాజులు మొదలుకుని ద'ఆల్బా, లోరియేల్ ప్రో, మరియు సెరావె నుండి లుక్సె సౌందర్యసాధనాల వరకు అమెజాన్ ఫ్యాషన్ అండ్ బ్యూటీ ఈ సీజన్లో ప్రతిష్ఠాత్మకమైన, ప్రతి సందర్భానికి చక్కగా అనువుగా ఉండే పండుగ సామాగ్రులను కూర్చి తీసుకువస్తోంది. అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2025 సమీపిస్తున్న తరుణంలో, కస్టమర్ల కోసం అంతర్జాతీయ మరియు స్వదేశీ బ్రాండ్లను నమ్మలేనంత తక్కువ ధరలకు, సరికొత్త అన్వేషణల కోసం మేము కట్టుబడి ఉంటాము," అని అమెజాన్ ఫ్యాషన్ బ్యూటీ విభాగ డైరెక్టర్ సిద్ధార్థ భగత్ అన్నారు

సాంసంగ్ గెలాక్సీ ఎస్ 25 ఎఫ్ ఈ మరియు గెలాక్సీ బడ్స్3 ఎఫ్ ఈ ఆవిష్కరణ

విశాలాంధ్ర - విశాఖపట్నం : భారతదేశపు అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్సంగ్, ఈరోజు వ్యక్తిగతీకరించిన ఏఐ అనుభవాలు మరియు ఏఐ ఆధారిత ఫోటోగ్రఫీ మరియు ఎడిటింగ్ సాధనాలతో గెలాక్సీ ఎస్ 25 ఎఫ్ ఈ ను ప్రారంభించినట్లు ప్రకటించింది. శక్తివంతమైన పనితీరు, దీర్ఘకాలం ఉండే 4900 ఎం ఏ హెచ్ బ్యాటరీ, మరియు మెరుగైన ఆర్మర్ అల్యూమినియం ఫ్రేమ్‌తో నిండిన గెలాక్సీ ఎస్ 25 ఎఫ్ ఈ సున్నితమైన గేమింగ్ కోసం పెద్ద వేపర్ ఛాంబర్‌తో కూడా వస్తుంది. 120 హెచ్ జెడ్ రిఫ్రెష్ రేట్‌తో కూడిన 6.7 అంగుళాల డైనమిక్ అమోలెడ్ 2 ఎక్స్ డిస్ప్లే సున్నితమైన, లీనమయ్యే విజువల్స్‌ను అందిస్తుంది. ప్రీమియం ఏ ఐ అనుభవం గెలాక్సీ ఎస్ 25 ఎఫ్ ఈ లో అంతర్నిర్మితంగా ఉన్న గెలాక్సీ ఏఐ, వన్ యు ఐ 8 మరియు మల్టీమోడల్ ఏఐ ఏజెంట్ల ద్వారా ఆప్టిమైజ్ చేయబడటంతో, మరింత మంది వినియోగదారులు సహజమైన మరియు అప్రయత్నమైన ఇంటరాక్షన్ యొక్క కొత్త శకంలోకి అడుగుపెడతారు. ఇక్కడ వాయిస్, టచ్ మరియు విజువల్ ఇన్‌పుట్ కలిసి రోజువారీ పనులను మరింత సులభతరం చేసి, వాటిని మరింత సహజంగా మారుస్తాయి. గెలాక్సీ ఎస్ 25 ఎఫ్ ఈ గూగుల్‌తో జెమినీ లైవ్, నౌ బార్ మరియు సర్కిల్ టు సెర్చ్‌తో వస్తుంది. ఈ తెలివైన సాధనాలు కమ్యూనికేషన్‌ను మెరుగుపరచడానికి, ఉత్పాదకతను పెంచడానికి మరియు రోజువారీ పరస్పర చర్యలను క్రమబద్ధీకరించడానికి రూపొందించబడ్డాయి.

శక్తివంతమైన ఒప్పో ఎఫ్31 5జీ సిరీస్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్, సెప్టెంబర్ 19 2025: మృదువైన, శక్తివంతమైన, మన్నికైన పనితీరుతో ఒప్పో ఇండియా ఎఫ్31 5జీ సిరీస్‌ను మార్కెట్ లోకి విడుదల చేస్తున్నట్లు సంస్థ ప్రతినిధి ఉపాసన తెలిపారు. శుక్రవారం స్థానిక హోటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. భారతదేశంలో మన్నిక, సున్నితమైన పనితీరుతో అవసరాన్ని తీర్చడానికి రూపొందించబడిందన్నారు. ఈ కొత్త సిరీస్ మూడు మోడల్స్‌లో అందుబాటులో కలవు. ఎఫ31 ప్రోం, ఎఫ్31ప్రో, ఎఫ్31. దీర్ఘకాలిక బ్యాటరీ, మెరుగైన వేడి నిర్వహణ, అధునాతన కనెక్టివిటీతో ఇవి రూపొందాయి. ఈ అప్‌గ్రేడ్‌లతో ఎఫ్31 5జీ సిరీస్ భారతదేశంలో రూ.35,000 లోపు అత్యంత సున్నితమైన, అత్యంత మన్నికైన స్మార్ట్‌ఫోన్ శ్రేణిగా నిలిచింది. వినియోగదారులు తమ ఫోన్‌లను తరచుగా పడవేస్తున్నట్లు అంగీకరించారు. ఎఫ్31 5జీ సిరీస్ దీనిని నేరుగా పరిష్కరిస్తుంది. ఈ వరుసలో 360ళీ కవచం ఉంటుంది, ఇది బహుళ-పొరల గాలి సంచి నిర్మాణంతో ఉంటుంది, అంతర్గత. భాగాలను బాహ్య ప్రభావం నుంచి కాపాడుతుంది. బయట దూళి నుంచి, నీటిలో మునిగినప్పుడు, 80ళీసెంటీగ్రెడ్ వరకు ఉష్ణోగ్రతలలో ఉన్న అధిక పీడన నీటిజెట్లను కూడా సమర్థవంతంగా నిరోధిస్తాయని తెలిపారు. దీని వల్ల కాల్స్, యూపీఐ చెల్లింపులు, ప్రత్యక్ష మార్గదర్శనం నిరంతరం సాఫీగా సాగుతాయన్నారు.

జోధ్ పూర్ మున్సిపల్ కార్పొరేషన్‌ను సందర్శించిన విశాఖ నగర మేయర్ బృందం

విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం : విశాఖపట్నం సెప్టెంబర్ 19: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ బృందం అధ్యయన యాత్రలో భాగంగా శుక్రవారం జోధ్ పూర్ మున్సిపల్ కార్పొరేషన్ ను సందర్శించారు. జోధ్ పూర్ మున్సిపల్ కార్పొరేషన్ సౌత్ మేయర్ వనిత సేథ్, కమిషనర్ సిద్ధార్థ పళనిచామితో కలిసి విశాఖ నగర మేయర్ పీల శ్రీనివాసరావు నాయకత్వంలోని కార్పొరేటర్లు, అధికారుల బృందం అధికారికంగా జోధ్ పూర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సమావేశం నిర్వహించడమైనదని జీవీఎంసీ కార్యదర్శి బి.వి .రమణ శుక్రవారం జోధ్ పూర్ నుండి తెలిపారు.ఈ సందర్భంగా గ్రేటర్ విశాఖపట్నం, జోధ్ పూర్ మున్సిపల్ కార్పొరేషన్ల అభివృద్ధి కార్యక్రమాలు, కార్యచరణ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరస్పరం వివరించుకున్నారు. ఈ సందర్భంగా విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జోధ్ పూర్ మున్సిపల్ కార్పొరేషన్ చేపడుతున్న అభివృద్ధి పనుల అంశాలపై సమీక్షించారని, జోధ్ పూర్ నిర్వహిస్తున్న ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, పారిశుద్ధ్యం, తాగునీటి వనరుల సద్వినియోగం, పచ్చదనం అభివృద్ధి మొదలైన వివరాలు జోధ్ పూర్ మేయర్ బృందం తెలిపారన్నారు. తదుపరి విశాఖ నగర అభివృద్ధిపై గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ అవలంబిస్తున్న అభివృద్ధి, ఆదాయ వనరులు, రోడ్లు, రవాణా, జంక్షన్లు, పార్కులు అభివృద్ధి, నీటి శుద్ధి కర్మాకారాలు, డ్రైనేజీ, మురుగునీటి వ్యవస్థ, లైటింగ్, ఉద్యానవనం, వ్యర్థాల నుండి విద్యుత్ ఉత్పత్తి మొదలైనవి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జోధ్ పూర్ మేయర్ బృందానికి వివరించడం జరిగినదని కార్యదర్శి తెలిపారు.అనంతరం జోధ్ పూర్ మున్సిపల్ కార్పొరేషన్ సౌత్ మేయర్ వనిత సేథ్, కమిషనర్ సిద్ధార్థ పళనిచామిలు విశాఖ నగర మేయర్ తో పాటు కార్పొరేటర్ల బృందానికి జ్ఞాపికను అందించి సత్కరించారు.

అదీప్ రాజ్ ఆధ్వర్యంలో 'చలో మెడికల్ కాలేజీ'కి వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర - పెందుర్తి : వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ (ఉత్తరాంధ్ర జోన్) పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్,విశాఖ జిల్లా అధ్యక్షులు కె కె రాజు ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ జిల్లా, పెందుర్తి నియోజకవర్గం నుండి యువజన, విద్యార్థి విభాగం, పార్టీశ్రేణులు పాడేరు నియోజకవర్గానికి భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ కూటమి నాయకులు కాలేజీ నిర్మాణమే జరగలేదు అని అన్నప్పుడు పోలీస్ వారితో ఎక్కడికక్కడ నిర్బంధనాలు దేనికి సంకేతం,రాష్ట్ర చరిత్ర లో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం హయాములో 17మెడికల్ కాలేజీలు మంజూరు చేసి 5మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేసి పేద విద్యార్థులకు మెడికల్ సీట్లు అందుబాటులోకి తెచ్చి విద్యార్థిలు కలలు నెరవేర్చిన ఘనత వై యస్ జగన్ దని పేర్కొన్నారు. ఈ కూటమి ప్రభుత్వం గెలిచిన వెంటనే ప్రైవేటీకరణ చేస్తూ కార్పోరేట్ కు కొమ్ము కాస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం. ప్రైవేటీకరణ జీవోను రద్దు చేయకపోతే ఉద్యమం మరింత్ర తీవ్రస్థాయికి చేరుతుందని అదీప్ రాజ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు,జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర, ఎంపీ తనూజా రాణి,మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి,మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్,గాజువాక సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి, వైజాగ్ ఈస్ట్ సమన్వకర్త మొల్లి అప్పారావు,మాజీ జీసీసీ చైర్మన్ శోభ స్వాతి రాణి,మాజీ క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్ జాన్ వెస్లీ, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ,యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలిశెట్టి సురేష్ రాజ్, జాయింట్ సెక్రెటరీ చందు యాదవ్, యువజన విభాగం ఉప అధ్యక్షులు రేగం చాణక్య, అరకు యువజన విభాగం అధ్యక్షుడు గబడి శేఖర్,జోనల్ ప్రెసిడెంట్ అంబటి శైలేష్,జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు బొడ్డపల్లి హేమంత్ కుమార్, పెందుర్తి యువజన విభాగం అధ్యక్షులు పెద్దిశెట్టి శేఖర్,పరవాడ వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వర రావు,వార్డు అధ్యక్షులు తమర్ల నర్సింగ్,వాలంటీర్ విభాగం అధ్యక్షుడు అవగడ్డ శ్రీనివాస్, సీనియర్ నాయకులు బొడ్డు ప్రకాష్, కానూరు జగదీష్,కర్రి వినోద్ కుమార్,పెందుర్తి మండలం యువజన విభాగం అధ్యక్షులు దిలీప్, కర్రి శ్రీనివాస్, వేపాడ శ్రీను, బట్టు సతీష్, నక్క మహేష్, ఉగ్గిన నాగార్జున,బోలెం హరి హేమంత్, సాయిరాం పాత్రుడు, కొమ్ము నవీన్, మణికంత తదితరులు పాల్గొన్నారు.

400 మిలియన్ల పరికరాలకు గెలాక్సీ ఏఐని అందుబాటులోకి తీసుకురానున్న సామ్‌సంగ్

విశాలాంధ్ర - విశాఖపట్నం : 2025 సంవత్సరం చివరి నాటికి ప్రపంచవ్యాప్తంగా 400 మిలియన్ల పరికరాలకు గెలాక్సీ ఏఐ తీసుకురానున్నట్టు సామ్‌సంగ్ ఈరోజు ప్రకటించింది. 2024లో, ప్రపంచంలోని మొట్టమొదటి ఏఐ ఫోన్, గెలాక్సీ ఎస్ 24 సిరీస్‌ను సామ్‌సంగ్ విడుదల చేసింది. ఇది ఏఐ ఆవిష్కరణకు మార్గం సుగమం చేసింది. అప్పటి నుండి, మల్టీమోడల్ ఇంటెలిజెన్స్‌ను అభివృద్ధి చేయడం ద్వారా సామ్‌సంగ్, తమ మొబైల్ ఏఐ పర్యావరణ వ్యవస్థను విస్తరించింది. వేరబల్స్, టాబ్లెట్‌లు, పిసిలు మరియు అంతకు మించిన ఉత్పత్తులలో ఏఐని మిళితం చేసింది. గెలాక్సీ పరికరాలకు అపూర్వమైన రీతిలో డిమాండ్ పెరుగుతోంది, గెలాక్సీ ఎస్ 25 వినియోగదారులతో 70 శాతం కంటే ఎక్కువ మంది వినియోగదారులు గెలాక్సీ ఏఐని చురుకుగా ఉపయోగిస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన గెలాక్సీ జెడ్ సిరీస్, వన్ యుఐ 8 ద్వారా సామ్‌సంగ్ యొక్క అత్యంత మెరుగైన ఫీచర్లను చేర్చడంతో గెలాక్సీ ఏఐని మరింత మంది వినియోగదారుల చెంతకు తీసుకువచ్చింది. గత రెండు సంవత్సరాలుగా గెలాక్సీ ఏఐని వినియోగదారులు విస్తృతంగా స్వీకరించారు, సామ్‌సంగ్ దాని వన్ యుఐ మెరుగుదలల ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వినియోగదారులకు శక్తివంతమైన, సృజనాత్మక, ఉత్పాదక ఫీచర్లను అందిస్తోంది. ఈ సంవత్సరం చివరి నాటికి, ప్రపంచవ్యాప్తంగా 400 మిలియన్లకు పైగా పరికరాలకు గెలాక్సీ ఏఐ అనుభవాన్ని తీసుకురావాలని సామ్‌సంగ్ లక్ష్యంగా పెట్టుకుంది.

కురపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - పద్మనాభం : మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కురపల్లి గ్రామం లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది. భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ 76వ జన్మదినం సేవ కార్యక్రమంలో భాగంగా జరిగిన ఉచిత వైద్య శిబిరము పాల్గొన్న భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ వైద్య విభాగ కన్వీనర్ రూపాకుల రవికుమార్ మాట్లాడుతూ వైద్య శిబిరాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు ఈ వైద్య శిబిరంలో రక్త పరీక్షలు, బీపీ పరీక్షలు, యూరిన్ టెస్ట్‌లు, షుగర్ టెస్ట్‌లు జనరల్ హెల్త్ చెకప్ లు నిర్వహించారు అవసరమగు వారికి మందులు, సిరపులు, ఆయింట్మెంట్లు మొదలగు లక్ష రూపాయలు విలువగల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షురాలు టీ నాగమణి డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ సింధు, డాక్టర్ ప్రభు తేజ డాక్టర్ హిమజ, స్టాఫ్ నర్స్ మాధురి, ఫార్మసిస్టులు సోమేశ్, నరసింహారావు మరియు భారతీయ జనతా పార్టీ పద్మనాభం మండల నాయకులు ఉపాధ్యక్షులు పాలూరు కృష్ణారావు, మచ్చ సోమేశ్ ప్రధాన కార్యదర్శి సిరిపురపు వెంకట్రావు, మాజీ అధ్యక్షుడు రెడ్డిపల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు హంస మహేష్, కార్యదర్శి మరగడ గౌరీ రెడ్డి, కళింగ పట్టపు అప్పన్న, గౌరీ అప్పారావు, గొర్లె శంకర్రావు, రాజయ్య, నీలం శెట్టి రాజు మొదలగు వారు పాల్గొన్నారు 160 పైగా వైద్య పరీక్షలు నిర్వహించారు.

సరికొత్త మోటో పాడ్ 60 ఎన్ఈఓతో విస్తరిస్తున్న మోటరోలా

విశాలాంధ్ర - విశాఖపట్నం : మొబైల్ టెక్నాలజీలో ప్రపంచ అగ్రగామి, భారతదేశ ప్రముఖ ఏఐ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ అయిన మోటరోలా, భారతదేశంలో తన ఎకోసిస్టమ్ పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరించేందుకు, ఈరోజు సరికొత్త మోటో పాడ్ 60 ఎన్ ఈ ఓ ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. వినోదం, సృజనాత్మకత, ఉత్పాదకతను సజావుగా మిళితం చేయడానికి రూపొందించబడిన ఈ టాబ్లెట్, 90 హెచ్ జెడ్ రిఫ్రెష్ రేట్‌తో కూడిన ఏకైక 11 అంగుళాల 2.5 కే డిస్‌ప్లేతో తన విభాగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుంది. రాయడం, స్కెచింగ్, తక్షణ శోధన కోసం బాక్స్ లోపల మోటో పెన్ తో బండిల్ చేయబడింది. కేవలం 490 గ్రా. బరువు, 6.9 మి.మీ. సన్నని కొలతలు కలిగిన మోటో ప్యాడ్ 60 ఎన్ఈఓ తన తరగతిలో అత్యంత తేలికైన, సన్నని 5జీ రెడీ టాబ్లెట్. ఇది ప్రయాణంలో ఉపయోగించడానికి అనువు గా ఉంటుంది. సులభమైన ఫైల్ బదిలీ, స్క్రీన్ షేరింగ్, క్రాస్ డివైస్ కంట్రోల్ కోసం అధునాతన స్మార్ట్ కనెక్ట్ ఫీచర్ ద్వారా శక్తివంతం. మీడియాటెక్ డైమెన్సిటీ 6300 5%+% ప్రాసెసర్‌తో వస్తుంది. ఇది మల్టీ టాస్కింగ్, స్ట్రీమింగ్, గేమింగ్, మరిన్నింటికి సున్నితమైన పనితీరును అందిస్తుంది. అన్నీ ప్రీమియం పాంటోన్-క్యూరేటెడ్ బ్రాంజ్ గ్రీన్ డిజైన్‌లో చుట్టబడి ఉంటాయి. మోటో ప్యాడ్ 60 ఎన్ఈఓ ఈ విభాగంలో కొత్త ప్రమాణాన్ని నెలకొల్పింది.

40వ వార్డులో డ్రైడే - ఫ్రైడే..

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి 40వ వార్డు ఎకేసీ కాలనీలో శుక్రవారం మల్కాపురం ఏరియా మలేరియా ఇనిస్పెక్టర్ డి రవికుమార్ ఆధ్వర్యంలో డ్రైడే - ఫ్రైడే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జోన్ - 5 కమీషనర్ బి.రాము, బయాల్జిస్టులు దాడి సాంబమూర్తి, వరప్రసాద్ రెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా, చికున్ గునియా తదితర సీజనల్ వ్యాధులను వ్యక్తిగత పరిశుభ్రతతోనే నివారించవచ్చన్నారు. పరిసరాల పరిశుభ్రతే తమ ఆరోగ్యానికి భద్రత అనే విషయాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అందుకు అనుగుణంగా తమ ఇంటితో పాటు ఇంటి చుట్టుపక్కల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవటంతో పాటు ఇంటిలోని ట్యాంకులు, కుండీలను వారానికి రెండు రోజులు శుభ్రపరుస్తూ ప్రతీ శుక్రవారం డ్రైడేను పాటించి తద్వారా సీజనల్ వ్యాధుల కారక దోమల వృద్ధిని అరికట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు తెదేపా అధ్యక్షులు నారపిన్ని రమణ (గేదెల రమణ), జనసేన నాయకులు నాని, జిల్లా మలేరియా హెల్త్ సూపర్ వైజర్ సూర్యనారాయణ, జిల్లా మలేరియా టెక్నికల్ హెల్త్ సూపర్ వైజర్ భవాని, శానిటరీ ఇనిస్పెక్టర్లు రమేష్, నవరత్నం, ఉరుకూటి సతీష్ యాదవ్, సునీల్ తదితరులతో పాటు సచివాలయ హెల్త్ సెక్రటరీలు, శానిటేషన్ సెక్రటరీలు, ఆశా కార్యకర్తలు, ఆర్పీలు, మలేరియా సిబ్బంది, అధిక సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల రక్షణ కోసం యుటిఎఫ్ రణభేరి బైక్ జాతా

విశాలాంధ్ర - అనందపురం : ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం, ఉపాధ్యాయులు విద్యార్థుల సమస్యలను పరిష్కరించు కోవడం కోసం యుటిఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా రణభేరి బైక్ జాతా కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ విషయంపై యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహన్‌రావు, రాష్ట్ర కార్యదర్శి కిశోర్‌కుమార్ వివరాలు వెల్లడించారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ఐదు కేంద్రాల్లో రణభేరి ప్రచార జాత మొదలైంది. శ్రీకాకుళం జిల్లా పలాసలో బస్టాండ్ దగ్గర డప్పు మోగిస్తూ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆనందపురం కూడలిలో ప్రారంభమైన ప్రసార జాత ఆనందపురం హైస్కూల్ వెళ్లి అక్కడినుండి చంద్రంపాలెం వెళ్లారు. సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి మాట్లాడుతూ, గత ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు ఒప్పందంలో భాగంగా అమలు చేసిన సాల్ట్ పథకం పాఠశాల విద్యా వ్యవస్థను దెబ్బతీసిందని, అదే విధానాన్ని ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించడం వల్ల విద్యార్థుల ప్రవేశాలు తగ్గుతున్నాయని విమర్శించారు. పాఠశాల సమయాన్ని యాప్ అప్‌లోడ్లతో వృథా చేస్తూ పిల్లలకు నాణ్యమైన విద్య అందకుండా చేస్తున్నారని ఆరోపించారు. ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలతో ముంచేయడం వల్లే ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులు బయటకు వెళ్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయులను కేవలం బోధనకే పరిమితం చేసి, అనవసర కార్యక్రమాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 12వ పి.ఆర్.సి చైర్మన్ ఇప్పటికీ నియమించకపోవడం, సిపిఎస్ రద్దు, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రణభేరి ప్రచార జాత సెప్టెంబర్ 25న గుంటూరులో ముగుస్తుందని, అప్పటి వరకు స్పందన రాకపోతే ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో కలసి పెద్ద ఎత్తున ఉద్యమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి టి.ఆర్. అంబేద్కర్, గౌరవాధ్యక్షులు అనకాపల్లి పైడ్రాజు, సహాధ్యక్షులు ఎన్. ప్రభాకర్, ఏ. విజయకుమారి, కోశాధికారి కే.రాంబాబు, జిల్లా కార్యదర్శులు చుక్క సత్యం, రిజ్వాన్, ఎం. రామకృష్ణ, రియాజ్ అహ్మద్, టీ.జగన్, వంగా రామలక్ష్మి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం. రవిబాబు, పూర్వ ప్రధాన కార్యదర్శి టి.అప్పారావు, జెవివి రాష్ట్ర కార్యదర్శి వై.ఏ.ఆర్.కే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, మహిళా ఉపాధ్యాయులు భారీగా హాజరయ్యారు.

స్వచ్ఛోత్సవ్ పోస్టర్ల ఆవిష్కరించిన కలెక్టర్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : స్వచ్ఛతా హీ సేవా - 2025 కార్యక్రమాల్లో భాగంగా రూపొందించిన స్వచ్ఛోత్సవ్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ శుక్రవారం కలెక్టరేట్ మీటింగు హాలులో ఆవిష్కరించారు. ఈ నెల 17 నుంచి మొదలైన స్వచ్ఛోత్సవ్ కార్యక్రమాలు అక్టోబర్ 02వ తేదీ వరకు కొనసాగుతాయని డీపీవో శ్రీనివాసరావు ఈ సందర్భంగా చెప్పారు. పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, డీఆర్వో భవానీ శంకర్, జడ్పీ సీఈవో నారాయణమూర్తి ఇతర అధికారులు పాల్గొన్నారు.